# నేషనల్ 'డాక్టర్స్ డే' Happy Doctors Day శుభాకాంక్షలు... Special Feature

## నిబద్ధతతోనే గుర్తింపు



త్రినాథరావు దంపతులను సన్మానిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు, ఉద్యోగులు

విజయనగరం ఫోర్ట్: నిబద్ధతో విధులు నిర్వర్తించిన వారికి గుర్తింపు లభిస్తుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన జెడ్పీ పరిపాలన అధికారి ఆరవెల్లి త్రినాథరావును జెడ్పీ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అత్యంత కీలకమైన జిల్లా పరిషత్‌లో పరిపాలన అధికారిగా త్రినాథరావు బాధ్యతాయుతంగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీఈఓ బీవీవీ సత్యనారాయణ, డిప్యూటీ సీఈఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే గుర్తింపు

- డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి



సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఉద్యోగులు

విజయనగరం అర్బన్: ఉద్యోగ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో అందించిన సేవలే ఉద్యోగులకు గుర్తింపును తెస్తాయని డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. సమాచార పౌర సంబంధాలశాఖ ఆడియో విజువల్ సూపరింటెండెంట్‌గా పనిచేసి ఉద్యోగవిరమణ చేసిన దామెర సత్యనారాయణను ఓ ప్రైవేటు హోటల్‌లో సిబ్బంది సోమవారం దుశ్శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏడీ టి.అప్పారావు, పార్వతీపురం ఏడీ ఎల్.రమేష్, ఇన్‌చార్జి డీఐపీఆర్‌ఓ ఎం.మల్లేశ్వరరావు, డివిజనల్ పీఆర్‌ఓ జానకమ్మ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని విద్యుత్ లైన్ల నిర్వహణ కారణంగా మంగళవారం పలు గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నామని ఆ శాఖ డీఈఈ త్రినాథరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పినతరిమి, పెదతరిమి, బొప్పడాం, వల్లూరు, బుచ్చన్నపేట, బొడ్డపేట, ఒమ్మి, మల్యాడ, వెంకన్నపాలెం, పారసాం, గెద్దపేట, చిన్న బూరాడపేట గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



విద్యాశాఖ సిబ్బందికి వినతి పత్రం అందిస్తున్న మధాహ్న భోజన పథకం నిర్వాహకులు

డెంకాడ: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు మండల విద్యాశాఖ సిబ్బందికి సోమవారం వినతిపత్రం అందజేశారు. మధాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని కోరారు. లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు ఒక్కొక్కరికీ రూ.20 చొప్పున చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ, భోజన పథకం నిర్వాహకులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో లోపాలను సవరించండి

నెల్లిమర్ల: రీసర్వేలో లోపాలను సవరించి రైతులకు మేలు చేయాలని కోరుతూ నెల్లిమర్ల మండల వైస్ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పతివాడ సత్యనారాయణ తహసీల్దార్ శ్రీకాంత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. రీసర్వేలో లోపాల వల్ల వన్‌బీలు రావడంలేదని, క్రయవిక్రయాలకు, ప్రభుత్వ రాయితీలకు దరఖాస్తు చేసేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

## ఎస్‌ఐ తీరుపై విచారణకు ఆదేశం

విజయనగరం క్రైమ్: ఇటీవల పట్టణంలో నివసిస్తున్న ఓ విశ్రాంత ఉద్యోగి ఇంటిలో దొంగతనం జరిగింది. ఆ ఘటనను కవర్ చేసేందుకు వెళ్లిన ఓ మీడియా ప్రతినిధి నుంచి టూటౌన్ ఎస్‌ఐ ఫోన్‌లాక్కోవడం, దుర్భాషలాడిన సంఘటనపై జర్నలిస్టు సంఘాలు ఆందోళనకు దిగాయి. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశాయి. ఘటనపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని డీఎస్పీ శ్రీనివాస్‌ను ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం ఆదేశించారు. టూటౌన్ ఎస్‌ఐను తన చాంబర్‌కు పిలిచి వివరణ అడిగినట్టు సమాచారం. ఈ సందర్భంగా టూటౌన్ నుంచి బదిలీ చేయాలని ఎస్పీకి ఎస్‌ఐ విజ్ఞప్తి చేసినట్టు సమాచారం.